

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 09 ఆగష్టు 2025 | పేజీలు : 04


# ఉద్యానవన పంటల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలి

- న్యూఢిల్లీలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ



నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియారంజన్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఎంపి

**అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ శుక్రవారం న్యూఢిల్లీలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియారంజన్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమగ్ర ఉద్యానవన అభివృద్ధి మిషన్ కింద అనంతపురం జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించి, వీటిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ చర్చలో భాగంగా గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం రూ.505 కోట్లలో సుమారు రూ.300 కోట్లు విడుదల చేయకపోయిన విషయాన్ని అధికారులు వెల్లడించగా, ఇది సరికాదని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కుప్పంలో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఈ)ను అనుసరించి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు, అరకు ప్రాంతాల్లో కొత్తగా సిఓఈలు ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో అరటి, పప్పాయ, చీనీ, దానిమ్మ, జామ, సపోటా, టమాటో వంటి ఉద్యానవన పంటల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని ఎంపీ అధికారులను కోరారు. అంతేకాకుండా, రైతులకు అవసరమైన కోల్డ్ స్టోరేజీలు, పోస్ట్ హార్వెస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటి పెండింగ్ ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, తద్వారా రైతులకు మార్కెట్ లింకేజీలు మరియు విలువ జోడింపు అవకాశాలు కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రైతుల అభ్యున్నతి, ఉద్యానవన రంగ అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిబద్ధతతో ఉండాలని, అనంతపురం జిల్లా ఉద్యానవన రంగంలో ముందంజ వేయాలని ఎంపీ అంబికా లక్ష్మినారాయణ స్పష్టం చేశారు.

# దాల్ మిల్ సూరి పై పిడి యాక్ట్ నమోదు

- జిల్లా వ్యాప్తంగా 36 కేసులు నమోదు - ఎస్పీ వి.రత్న





దాల్ మిల్ సూరి (ఫైల్ ఫోటో) , వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ వి ర త్న

**పుట్టపర్తి, ఆగస్టు 08, ప్రభాతవార్త**

వివిధ వ్యాపారాల పేరుతో కోట్లాది రూపాయలు మోసాలకు పాల్పడినందున దాల్మిల్ సూరి అతని సోదరుడు పాండులపై కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ విరత్న పేర్కొన్నారు. ఇప్పటికే వీరు పాల్పడ్డ మోసాలపై బాధితులు ఒక్కొక్కరు వచ్చి ఫిర్యాదులు చేస్తుండంతో వీరి మోసాలు బయటపడ్డాయి. కోట్లాది రూపాయలు మోసాలకు పాల్పడడమే కాక ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు తెలియజేశారు. దీనితో దాల్ మిల్ సూరి పై కలెక్టర్ ఉత్తర్వులు మేరకు పిడి యాక్ట్ కూడా నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డి.ఎస్.పివిజయ కుమార్తో కలిసి ఎస్పీ విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దాల్ మిల్ సూరి అలియాస్ మొరంశెట్టి సురేష్ అలియాస్ సురేష్ కుమార్ అలియాస్ ఎం.సురేష్ అలియాస్ సూరి, తండ్రి వెంకటరామప్ప, అనే వ్యక్తి వృత్తిరీత్యా వృత్తి దాల్ వ్యాపారం చేసుకుంటూ ధర్మవరం రోడ్డు, కొత్తచెరువు గ్రామంలో నివాసం ఉంటున్నాడన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే, కాక వివిధ రాష్ట్రాలలో నేరాలు, మోసాలు, భూమి అక్రమాలు, దోపిడీ, వైట్ కాలర్ నేరాలు, ఎస్సీ, ఎస్టీకులాల వారిపై దౌర్జన్యాలు మరియు అనేక పౌర మరియు ఆర్థిక వివాదాలలో అనేక కేసులు నమోదయాయ అన్నారు. అతని నేరపూరిత వైఖరి కారణంగా సాధారణ ప్రజల మరియు అమాయక గ్రామస్తుల ప్రాణాలకు ముప్పు ఉందన్నారు. దాల్ మిల్ సూరి పాల్గొంటున్న నేర కార్యకలాపాలు సమాజానికి చాలా హానికరం మరియు అతను సమాజంలో స్వేచ్ఛగా తిరుగుతుంటే అది చట్టాన్ని గౌరవించే పౌరులు , అమాయక సాధారణ ప్రజల మనస్సులలో భయాందోళనలను సృష్టిస్తున్నట్లు తెలియజేశారు. దాల్ మిల్ సూరి, అతని అనుచరులు హింసాత్మక, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. తన చర్యల ద్వారా అతను బూట్ లెగర్లు, దోపిడీదారులు, మాదకద్రవ్యాల నేరస్థులు, గూండాలు, అనైతిక రవాణా నేరస్థులు మరియు భూ కబ్జాదారుల చట్టం, 1986 లోని తిశి సెక్షన్ 2 లోని క్లాజ్ (జి)లో నిర్వచించబడిన "గూండా" గా వ్యవహరిస్తూ ఉన్నాడన్నారు. ఇప్పటివరకు అతను, 36, కేసులు మరియు అనేక సివిల్ మరియు నగదు లావాదేవీలలో పాల్గొన్నట్లు తెలియజేశారు. పైన పేర్కొన్న అన్ని క్రిమినల్ కేసులలో దాల్ మిల్ సురేష్ మరియు అతని అనుచరులు కోర్టులలో బెయిల్ పొంది స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. దాల్ మిల్ సురేష్ అనే వ్యక్తి తన వ్యాపార వ్యూహాలతో అప్పు మీద ఆహార ధాన్యాల హోల్‌సేల్ వ్యాపారం చేస్తూ, అమాయక రైతులను / సన్నకారు వ్యాపారులను మోసం చేశాడు, వారి భారీ మొత్తాలను దోచుకున్నాడన్నారు. అందువల్ల ప్రజల శాంతి పరిరక్షణ దృష్ట్యా అతని నిర్బంధం చాలా అవసరమని, కేసులు నమోదు చేయడం, రిమాండ్‌కు పంపడం మరియు విచారణకు హాజరుపరచడం ద్వారా అతనిపై సాధారణ చట్ట నిబంధనల ప్రకారం తీసుకున్న చర్యలు ప్రజా శాంతి పరిరక్షణకు హాని కలిగించే అతని చట్టవిరుద్ధమైన, మోసపూరిత కార్యకలాపాలను అరికట్టడంలో ఎటువంటి ప్రభావం చూపలేదన్నారు. పోలీసులు పదే పదే హెచ్చరికలు మరియు కౌన్సెలింగ్ ఇచ్చినప్పటికీ, అతను తనవైఖరిని మార్చుకోలేదనీ, అతని చట్టవిరుద్ధ కార్యకలాపాలను కొనసాగించాడు. గత 06 అతను 07 క్రిమినల్ కేసుల్లో పాల్గొన్నాడనీ, ఈపరిస్థితులదృష్ట్యా, 1986నాటి అక్రమ రవాణాదారులు, దోపిడీదారులు, మాదకద్రవ్యాల నేరస్థులు, గూండాలు, అనైతిక రవాణా నేరస్థులు మరియు భూ కబ్జాదారుల ప్రమాదకరమైన కార్యకలాపాల నిరోధక చట్టంలోని సెక్షన్ 2లోని క్లాజు (జి)లో నిర్వచించబడిన "గూండా" నిర్వచనం కిందకు దాల్మిల్ సూరి వస్తాడని నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదకరమైన కార్యకలాపాలలో అతను మరలా పాల్గొనకుండా నిరోధించడానికి దాల్ మిల్ సురేష్‌ను అదుపులోకి తీసుకోవడం చాలా అవసరమన్నారు. కొత్తచెర్వు పోలీస్ స్టేషన్ లోని హెచ్ ఎస్ నెంబర్: 21/ఏఎన్ ప్రకారం దాల్ మిల్ సురేష్ అనే వ్యక్తి అనుమానితుడి షీట్ కలిగి ఉన్న "అనుమానితుడు" అని మరియు అతని నడవడికలు నిఘాలో ఉన్నాయని కూడా సమర్పించబడినదాన్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా కలెక్టర్ చట్టవిరుద్ధమైన కార్యకలాపాల నివారణ చట్టం 1986లోని సెక్షన్ 3 (2)లోని నిబంధనల ప్రకారం, ప్రజా శాంతికి హాని కలిగించే కార్యకలాపాలలో పాల్గొనకుండా నిరోధించడానికి అదుపులోనికి తీసుకోవడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలియజేశారు. వారికి సంబంధించిన గత మూడు సంవత్సరాలలో బ్యాంకు ఎకౌంటు యొక్క లావాదేవీలు ఇవ్వాలని అదేవిధంగా అతని అనుచరులు 32 మందిని గుర్తించడం జరిగింది. ఇంకా కొందరు కర్నాటక ఇతరరాష్టాలలో సహాయసహకారాలు అందించిన వారి వివరాలను సేకరిస్తున్నామని, శ్రీ వెంకటేశ్వర దాల్ మిల్ వీటి పై జరిగిన లావాదేవీలు బ్యాంకు ఎకౌంటు వివరాలనుకూడా సేకరిస్తుండడం జరుగుతుందని దాల్ మిల్ సూరి ఆదార్ నెంబర్ తో బ్యాంకు ఎకౌంటు యొక్క లావాదేవీలు పరిశీలిస్తున్నా మని వాటి కోసం సదరు బ్యాంకు అధికారులకు పూర్తి వివరాలు అందజేయాలని వారిని ఆదేశించడం జరిగింది అని అన్నారు. వీరి అనుచరులు ఆదార్ నంబర్ ద్వారా బ్యాంకు ఎకౌంటు లావాదేవీలు అధికారుల ద్వారా సేకరించడం జరుగుతుందన్నారు. దాల్ మిల్ సూరి యొక్క పాన్, ఆధార్ ద్వారా అతనికి ఉన్నటువంటి స్థిరస్తులను వివరాలను సబ్ రిజిస్టర్ ను కోరడమైనది. సూరి పైన మరియు అతని తమ్ముడు పాండు పైన నమోదు చేయబడిన ఈడి కేసుల యొక్క వివరాలను పంపమని నేరం చేసిన వారి ఎకౌంటు లు కూడా ఫ్రీజ్ చేయమని బ్యాంకు అధికారులను కోరినట్లు తెలిపారు. ఇతని అచూకి తెలపాలని కర్ణాటక తమిళనాడు తదితర రాష్టాలలో మోసాలకు పాల్పపడి కేసులు నమోదు అయిన రాష్టాలలో లుక్ నోటిసులు జారి చేయడం జరిగిందన్నారు. ఇంకా వీరి బాధితులు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే పోలీస్ శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గారితో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ కొత్తచెరువు అప్ గ్రేడ్ సిఐ మారుతి శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపి అంబికా లక్ష్మినారాయణకు రాఖీ కట్టిన నంద్యాల ఎంపి



**అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో**

రాఖీ పండుగను పురస్కరించుకుని, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పార్లమెంట్‌లో అనంతపురం ఎంపీ శ్రీ అంబికా లక్ష్మినారాయణకి రాఖీ కట్టి తమ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటారు. ఈ సందర్భంగా వారు సోదర సోదరీమణుల బంధం ఎంత విలువైనదో గుర్తు చేశారు. భారతీయ సంస్కృతిలో ఉన్న బంధాలు, ఆచారాలు రాజకీయ వేదికలకూ చక్కగా ప్రాధాన్యం కలిగిస్తున్నాయి. అనే విషయం మరోసారి తేటతెల్లమైంది.

ఎంపి అంబికా లక్ష్మినారాయణకు రాఖీ కడుతున్న నంద్యాల ఎంపి ←

# అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే కాలువ సామర్థ్యాన్ని రెండింతలు పెంచాం

**రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తా**

**రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**







విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , కాలువల ప్రవహిస్తున్న నీటిని పరిశీలిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ,నూతనంగా ప్రతిష్ఠించిన అంజనేయ స్వామి ని దర్శించుకున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**వజ్రకరూరు,ఆగస్టు 8 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపలే హంద్రీనీవా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వజ్రకరూరు మండలం శ్రీరామనగర్ (బొడిసానిపల్లి) గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, నాగప్రతిష్ట, ధ్వజస్తంభ శిఖర మరియు గ్రామశిల ప్రతిష్ట, శ్రీరామనగర్ కాలనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ శుభ కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా సంతోషం అన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రారంభోత్సవం మరియు కొత్తగా ఒక గ్రామం 40 ఇళ్లు నివసించేలా ఏర్పాటు చేసుకోవడం ఆనందకరమన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా అందులో పాలు పంచుకోవడం తనకెంతో సంతోషమని, 1994 నుంచి ఇప్పటివరకు రాజకీయ అభివృద్ధిలో, ప్రతి దశలో ప్రజలంతా నన్ను ఆశీర్వదిస్తూ వచ్చారన్నారు. రాజకీయ ఎదుగుదలలో ఇంతటి మహోన్నత స్థాయికి తీసుకురావడానికి సహకరించిన నాయకులకు, ఉరవకొండ నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తానని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, సమస్యలను పరిష్కారం చేయాలంటే నాపై ఉన్న నమ్మకం ఏమాత్రం వమ్ము కానీయకుండా, మీ అందరి ఆశలు, ఆకాంక్షల్ని తీర్చడానికి భగవంతుడు శక్తి ఇచ్చిన మేరకు తాను పనిచేస్తానన్నారు. మనుషులకు చేపలు తెచ్చి పెట్టడం కాదు.. చేపలు పట్టడం నేర్పించమని కార్ల్ మార్క్స్ చెప్పారని, మనుషులను వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా చేయాలన్నారు. 2019 ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఉరవకొండకి వచ్చి అధికారంలోకి వస్తే మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పారని, అయితే ఐదేళ్లలో ఒక గంప మన్ను తీయలేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపల ఆరు మోటర్ల నుంచి 12 మోటర్లకు వాడుకునేలా కాలువని రెండింతల సామర్థ్యానికి తీసుకువెళ్లడం జరిగిందని, అది తమ ప్రభుత్వానికి ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధి అన్నారు. తాను ఎక్కడ ఉన్న తన మనసు ఇక్కడే ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకుంటానన్నారు. ఈరోజు హంద్రీనీవా మెయిన్ కెనాల్ ని పూర్తి చేశామని, తర్వాత పిల్ల కాలువలకు వెళతామని, రోడ్లు వేస్తున్నామని, స్కూల్ భవనాలను రూపుదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, చెప్పినట్టుగానే ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చామని, పెన్షన్లను 4,000 చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేయడంలో రూపాయి ఎలా తీసుకురావాలి, ఎలా ఖర్చు పెట్టాలో నేర్పించే మహిళలే తనకు స్ఫూర్తి అని అన్నారు. 10 లక్షల కోట్ల అప్పు ఉండి, లక్ష కోట్ల బిల్లులున్నా ఉన్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్ల పెంపు పథకాలన్నీ అమలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాము ప్రజల కోసమే కష్టమైన పని చేస్తున్నామన్నారు. ప్రజలు, రైతుల జీవితాల్లో వెలుగు రావాలని హంద్రీనీవా కాలువని వెడల్పు చేశామని, తాను వస్తూ కాలవలో నీళ్లు చూస్తే సంతోషం వేసిందన్నారు. గతంలో అభివృద్ధి పనులు చేయలేదని, గతానికంటే రెండింతలు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనునిత్యం చెబుతున్నారని, అందుకు అనుగుణంగా భవిష్యత్తు కోసం, రేపటి తరం కోసం తాము కష్టపడి పని చేస్తున్నామన్నారు. రైతులు, మహిళల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా కృషి చేస్తున్నామని, చెప్పినటువంటి మాటను ఎంత కష్టమైనా నిలబెట్టుకుంటామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధిని ఇప్పటికే పరుగులు పెట్టిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఉరవకొండ పట్టణంలో 15 రోజులకు ఒకసారి నీళ్లు ఇచ్చేవారని, తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే, నూరు రోజుల్లోనే తాము పని చేసి రోజు విడిచి రోజు ఉరవకొండ పట్టణంలో నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# 'హనుమాన్ దర్శన్'కు డొక్కుబొస్సులు

- ప్రయాణికుల పట్ల చులకన భావనతో వ్యవహరిస్తున్న అధికారులు - ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు చెల్లవ్..

- అంతా నాయిష్టం అన్న ధోరణిలో డిఎం..! - ఇదండీ అనంతపురం డిపోలో నిర్వాకం





అనంతపురం డిపోకు చెందిన డొక్కు బస్సు, ఇతర డిపోకు చెందిన కండీషన్ ఉన్న బస్సు

**అనంతపురం ఆగస్టు08 ప్రభాతవార్త**

హనుమాన్‌దర శ్నన్ పేరుతో ఆర్టీసి అనంతపురండిపో నుంచి డొక్కుబస్సులు పంపుతుండడం.. ప్రయాణీకులు ఏదైనా ప్రశ్నిస్తే వారి పట్ల చులకన, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుండడం.. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు చెల్లవ్... ప్రయాణికులు ఫోన్ చేస్తే డిఎం ఎత్తకుండా.. అంతా నాయిష్టం అన్న ధరోణిలో ఆర్టీసి డిపో మేనేజర్ వ్యవహరిస్తుండడం పట్ల దర్శనానికి వెళ్లే భక్తులు విధిలేని పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సిన పరిస్థితి అనంతపురం డిపోలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే,

పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఇంటిల్లిపాది ప్రతి శని, మంగళవారాల్లో ఏకకాలంలో(ఒకేరోజు) కొలువై వున్న మురడి, నేమకల్లు, కసాపురంలో వున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలకు వెళ్లి తమదైన శైలిలో మొక్కులు తీర్చుకోవడం జిల్లావాసులకు తెలిసిందే. ప్రవేటు వాహనాలకు ధీటుగా ఆర్టీసి అధికారులు జిల్లాలోని వివిధ డిపోల నుంచి హనుమాన్ దర్శన్ పేరుతో ప్రత్యేక సర్వీసులు ప్రతిఏటా ఏర్పాటు చేసి ఒకేరోజు దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేయడం ఆనవాయితీ.

ఈ తరుణంలో మొదటి, ఆఖరు వారాల్లో కొంత రద్దీ తక్కువగా వున్న రెండవ, మూడవ వారములలో భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు వెళ్లి దేవుళ్లను దర్శించుకుంటారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాల్లోని ధర్మవరం, పుట్టపర్తి, తాడిపత్రి, రాయదుర్గం, కదిరి తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసి అధికారులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తారు. అయితే అనంతపురం డిపో మేనేజర్, పర్యవేక్షించే కింది స్థాయి అధికారయంత్రాంగం మా త్రం హనుమాన్ దర్శన్‌కు వెళ్లే భక్తుల పట్ల చులకన భావన, నిర్లక్ష్యం ధోరణి అవలంభిస్తున్నారన్న అపవాదు ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే ఇతర డిపోల నుంచి మంచి కండీషన్ కలిగి వున్న సర్వీసులను పంపుతుంటే అనంతపురం డిపోలో మాత్రం డొక్కుబస్సులు ఏర్పాటు చేయడం పట్ల భక్తులు అధికారులు పట్ల మండిపడడం కనిపించింది. ముందే రిజర్వేషన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవడం వల్ల డిపో వద్ద ఏ బస్సు పెట్టినా ఎక్కుతారన్న ధోరణిలో అధికారులు వ్యవహరిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేయడం కనిపించింది. ఈ డిపో వద్దకు వచ్చి ఇతర సర్వీసులు కండీషన్ బాగా వున్న కొత్త బస్సులు వెళుతుంటే మాకేమో డొక్కుబస్సులు వేశారంటూ భక్తులు కింది స్థాయి అధికారులపై ఆవేదన వ్యక్తం చేస్తే, మాకు తెలియదు డిపో మేనేజర్ ఆదేశాలు అంటూ తప్పించుకుని వెళ్లడం , తప్పదన్న ధోరణిలో డొక్కు బస్సుల్లోనే ప్రయాణికులు ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది.

సాధారణంగా వృద్దులు, రిటైర్డ్ ఉద్యోగులు ఈ దైవదర్శనానికి అధికంగా వెళ్లడం తెలిసిందే. వీరికి ప్రభుత్వం వయసు రీత్యా ఇచ్చే రాయితీలు వర్తించవని, అలాగే మూడు, నాలుగా దశాబ్దాలు ఆర్టీసిలో పనిచేసి రిటైర్డ్ అయిన వారికి, జర్నలిస్టులకు కూడా అనుమతులు లేకుండా ఈ డిపో మేనేజర్ చేయడం పట్ల తీవ్ర మనస్థాపానికి గురౌతున్నారు. అనంతపురం డిపో మేనేజర్ మాత్రం అంతా నాయిష్టం అన్న దోరణిలో వ్యవహరిస్తూ తనదైన శైలిలో ఇష్టారాజ్యంగా ప్రత్యేక సర్వీసులు తిప్పుతున్నారని, ఇతర డిపోల అధికారులు మాత్రం రాయితీలు, రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగులు అనుమతులు ఇస్తున్నారు. హనుమాన్ దర్శన్‌కు వెళ్లేందుకు డిపో వద్దకు ఉదయాన్నే చేరుకుంటారు.

అక్కడ ఏవైనా భక్తులు అసౌకర్యాల పట్ల ప్రశ్నిస్తే కింది స్థాయి పర్యవేక్షకులు డిపో మేనేజర్‌పై నెట్టడం, మేనేజర్‌కు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తకుండా తప్పించుకుం టున్నాడంటూ పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఎలా వున్నా వెళ్లక తప్పదన్న ధోరణిలో ప్రయాణం చేయాల్సిన దుస్థితి వుందన్న భావన నెలకొంది. ?ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ప్రయాణికులకు డొక్కుబస్సులు కాకుండా మంచి బస్సులు ఏర్పాటు చేయించడంతో పాటు ప్రభుత్వం వృద్ధులకు, ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులకు, వికలాంగులకు, జర్నలిస్టులకు రాయితీ కల్పించేలా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# జిల్లాలో 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు... 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు

**జిల్లాలో ఓపెన్ డ్రింకింగ్ లపై కొనసాగుతోన్న స్పెషల్ డ్రైవ్ జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 8 ప్రభాతవార్త**

జిల్లాలో పోలీసులు 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు , 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు... బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేస్తూ ఆయా పోలీసులు స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తున్నారన్నారు. గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై 626 ఎం.వి కేసుల నమోదు. అలాగే 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై జిల్లాలో 626 ఎం.వి కేసుల నమోదు చేశారు. వీరికి 2,27,046/ ఫైన్స్ వేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధిల్లో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు... రోడ్డు భద్ర`తా నిబంధనలు తప్పనిసరిగా పాటించండి..రోడ్డు భద్రతా నిబంధలలో భాగ`ంగా వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్, ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరిం చాలి. ఓవర్లోడ్ తో వెళ్లరాదు. మద్యం సేవించి వాహనం నడుపరా దు. ఒన్ వేలలో వెళ్లరాదు. నో పార్కి ంగ్ ప్రదేశములలో పార్కింగ్ చేయ రాదు. వాహనాలలో అధిక శబ్దంతో కూడిన టేపు రికార్డ్ , తదితరాలు ఉపయోగిం చరాదు. అధిక వేగం తో వెళ్లరాదు. నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయరాదు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరుకు మించి ప్రయాణ ించరాదు. ముఖ్యంగా... ఆటోలలో పరిమితికి మించి ప్ర యాణీకులను తీసుకెళ్లరాదు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదు. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వవలె ను. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



← డ్రంక్ అండ్ డ్రైవ్ పరిశీలనలో పోలీసులు

02ATP27_02ATP27.qxd 08-08-2025 PM 10:26 Page 1





ప్రమాద స్థితిలో ఉన్న విద్యుత్ స్థంభం

## ప్రమాదపు అంచుల్లో విద్యుత్ స్థంభం

గుమ్మఘట్ట ఆగస్టు 08 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోనభావి గ్రామం లో ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రం సమీపంలో ఉన్న మెయిన్ లైన్ విద్యుత్ స్థంభం ప్రమాదపు అంచుల్లో ఉంది గత కొన్ని నెలలుగా నాటిన విద్యుత్ స్తంభాలు సరిగ్గా నాటకపోవడంతో అక్కడ ఉన్న త్రాగు నీరు పైపు లికేజ్ కావడం తో విద్యుత్ స్థంభం చుట్టూ గుంత పడి మట్టి బయటికొచ్చింది స్థంభానికి ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామ సర్పంచ్ స్థానికులు చెబుతున్నారు అంగన్వాడీ కేంద్రం సమీపంలో ఉన్నందున స్థానికులు కు పిల్లలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని అధికారులు వెంటనే స్పందించి ఎటువంటి ప్రమాదము చోటు చేసుకోకుండా కాపాడాలని విన్నవించారు

## ఘనంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు



కంబదూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త

కంబదూరు మండలం వ్యాప్తంగా శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకున్నారు. మల్లేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వంటారెడ్డి పల్లిలోని జర్నలిస్ట్ నవీన్ కుమార్ స్వగృహంలో లక్ష్మిదేవి ప్రతిమలను అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన పండ్లు, పువ్వులు, పిండి వంటకాలు పెట్టి వారు పూజించారు. ప్రతి ఇంట్లో అమ్మవారి ప్రతిమలను అలంకరించి ప్రజలు వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు.

## అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలి

### ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి నాగరాజు

కనేకల్లు ఆగస్టు 08 ప్రభాతవార్త



తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కనేకల్ మండలంలోని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఎం దండోరా ఎంఆర్పి ఎస్ ఉమ్మడి జిల్లా ల ప్రచార కార్య దర్శి హెచ్ నాగ రాజు తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నీళ్ల లేని నిరుపేదలు చాలామంది అర్హులుఉన్నారని వీరందరికీపట్టాలు మంజూరు చేసి ఇంటినిర్మించాలని డిమాండ్చేశారు. కేఎస్బాబు ఆశీస్సులతో ఉమ్మడి జిల్లాప్రచారకార్యదర్శిగా నాగరాజును ఎన్నుకున్నారు. అలాగే తాలూకాఅధ్య క్షులుగా సమరసింహ మండలఅధ్యక్షులుగా లక్ష్మీనారాయణ కనేకల్ యూత్ అధ్యక్షునిగా లాలు ప్రసాద్ ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

### మహిళలకు పసుపు కుంకం తాంబూలాలు అందజేత



కళ్యాణదుర్గం, ఆగస్టు 8 ప్రభాతవార్త :

శ్రావణమాసం శుక్రవారం శ్రీ వర మహాలక్ష్మి వ్రతాన్ని ప్రతి ఇంట మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి మంత్రోచ్ఛారణల నడుమ భక్తిశ్రద్ధలతో అమ్మవారి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిండి వంటలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం మహిళలకు వాయినాలు ఇచ్చి శ్రీ వర మహాలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొనాలి మండల నాయకుల కు ఆహ్వానం

సోమందేపల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త



మండల నాయకులను కృష్ణాష్టమి వేడుకలకు ఆహ్వానిస్తున్న యాదవ సంఘం నాయకులు.

మండలంలోని వివిధ పార్టీలలో ఉన్న నాయకులను ఆగస్టు 22న జరిగే శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొనాలని యాదవ సంఘం నాయకులు శుక్రవారం ఆహ్వాన పత్రికలను ముఖ్యుల కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ భగవానుడు అందరికీ దేవుడని అలాంటి దైవ కార్యములు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మండల జడ్పిటిసిలు కు, ఎంపీపీలు కు, కన్వీనర్లు కు ,ఎంపీటీసీలు కు ముఖ్య నాయకులు అందరిని వారి స్వగృహాల వద్దకు వెళ్లి ప్రతి ఒక్కరిని కుటుంబ సపరివార సమేతంగా హాజరుకావాలని కోరడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఉన్నారు.

## సీపీఐ నేత కామ్రేడ్ శివన్న కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి


### -అండగా ఉంటానని భరోసా కల్పించిన పయ్యావుల కేశవ్



శివన్న చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీన అనారోగ్యం తో మరణించిన సీపీఐ పార్టీ సీని యర్ నాయకులు కామ్రేడ్ ఎస్. శివన్న కుటుంబాన్ని శుక్రవారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరామర్శించారు. పట్టణంలోని ఆయన ఇంటికి వెళ్లిన మంత్రి శివన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, యేళ్ల తిమ్మప్ప, అల్లాబకాష్, రహంతుల్లా ఈడిగ వేణుగౌడ్ తదితరులు ఉన్నారు.



శివన్న కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

## మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చిన దుర్గా భవాని అమ్మవారు

### -శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు



మహాలక్ష్మి రూపంలో దర్శనమిస్తున్న దుర్గా భవాని అమ్మవారు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

పట్టణంలో వెలసిన దుర్గా భవాని అమ్మవారు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ 3వ శుక్రవారం మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు. వరలక్ష్మి వ్రతం కావడంతో తెల్లవారు జాము నుండి అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, పూజలు, అలంకరణ మహా మంగళహారతి కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యం సమర్పించగా ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలు అందించింది. ఈ కార్యక్రమంలో పూజలు, ప్రసాద దాతలు చల్లా నరసింహులు, సునంద, విశ్వనాథ్, మానసాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిటికి కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఎ రెన్యూవల్ చేసేదాకా పోరాడుతాం

### దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో



ఆర్డిటి కోసం దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 8 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలో హరిదిని గిరిజన బడుగు బలహీన వర్గాల పేదరిక నిర్మూలన కోసం నిరంతరం శ్రమించిన స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్ డి టి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోవడంతో ఇతర దేశాలకు తరలి వెళుతున్న నేపథ్యంలో ఆ సంస్థను జిల్లా ప్రయోజనాల కోసం కాపాడుకునే ప్రయత్నంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణములో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా




రాస్తారోకోను అడ్డుకుంటున్న పోలీసులు

దళిత సంఘాల నాయకులు హక్కులప్ప లక్ష్మణమూర్తి వైసీపీ నాయకులు బిక్కి హరి తిప్పే స్వామి నాయక్ తదితరుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం గంటపాటు ప్రధాన కూడలి టి సర్కిల్ లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు ఆర్టీసీ బస్సులు రాకపోకలు స్తంభించుకోవడంతో సమస్యగా మారింది. ఈ సందర్భంగా ఆందోళనకారులు ఆర్ డి టి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ వెనువల్ చేయాలని నినాదాలు చేశారు. ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

## పచ్చగా కళకళలాడుతున్న వర్షాధార పంటలు..!

### -విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రైతులకు ఊరట -సాధారణ సాగు విస్తీర్ణం కంటే తగ్గిన పంటల సాగు -ప్రత్యాన్నాయ పంటల విత్తనాలు కోరుతున్న రైతులు







చిన్నముష్టూరువద్ద పచ్చగా కళకళలాడుతున్న వేరుశెనగ పంట, ఏపుగా పెరిగిన కంది పంట, జీవం పోసుకున్న ఆముదం పంట

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పంటలు కళకళలాడుతున్నాయి. ఖరీఫ్ పంట కాలం ప్రారంభమైన తరువాత దాదాపు నెలన్నర రోజులుగా అప్పుడప్పుడు చిరుజల్లులు మినహా మంచి వర్షాల జాడలేకపోవడంతో అరకొరగానే సాగైన వేరుశెనగ, కంది, ఆముదం తదితర పంటలు వాడుముకం పట్టాయి. జూలై నెలలో వేరుశెనగ పంట పెట్టుకుందామని వేసి చూసిన రైతులకు నివాశే ఎదురైంది. ఈ క్రమంలోనే గత నాలుగైదు రోజులు పగలు రాత్రి భారీ వర్షాలు కురుస్తుండటంతో పంటలు జీవం పోసుకున్నాయి. ఉరవకొండ డివిజిన్‌లో ఖరీఫ్ పంట కాలంలో సాధారణ సాగు విస్తీర్ణం 55,147 హెక్టార్లుకాగా ఇప్పటివరకు దాదాపు 10,000 హెక్టార్ల వరకు మాత్రమే పంటలు సాగయ్యాయి. ఖరీఫ్‌లో అత్యధికంగా సాగయ్యే వేరుశెనగ విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ఇప్పుడు వర్షాలు కురిసినా వేరుశెనగను మాత్రం విత్తుకోవద్దని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఇప్పుడు సాగు చేస్తే పంట చేతికందే అవకాశం తక్కువగా ఉండి నష్టపోవాల్సి వస్తుందని అంటున్నారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రాయితీతో అందించాలని రైతులు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో వరమహాలక్ష్మి వ్రతం

### -అమ్మవారికి కొనసాగిన విశిష్ట పూజలు



ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ మాసం 3వ శుక్రవారం మండల వ్యాప్తంగా వరమహాలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇళ్లల్లో అమ్మవారి చిత్రపటాలు, ప్రతిమలను కొలువుదీర్చి విశేషంగా అలంకరించి వివిధ రకాల పిండి వంటలు, పండ్లను నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక వ్రత పూజలు జరుపుకున్నారు. వరాలిచ్చే దేవతగా కొలుస్తూ శ్రావణమాసం పౌర్ణమికు ముందు వచ్చే శుక్రవారం రోజు వర మహాలక్ష్మి వ్రతం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వరమహాలక్ష్మి అమ్మవారిని పూజించడంవల్ల అష్టైశ్వర్యాలు సిద్ధించడమే కాకుండా కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని మహిళలు నమ్ముతారు.

## వర మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన ఉద్భవలక్ష్మి అమ్మవారు

### -శ్రావణ మాసం 3వ శుక్రవారం కావడంతో ప్రత్యేకాలంకరణ

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త



మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ మాసం 3వ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా వర మహాలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు బాలాజీ అమ్మవారికి ఉదయం విశేష అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని కుంకుమార్చనలు చేయించారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం

అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త



వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని అగళి మండలంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లల్లోని మహిళలు వరలక్ష్మి ప్రతిమను ఏర్పాటు చేసుకుని వివిధర కాల పూలతో, గాజులతో అలంకరించారు. వరలక్ష్మి ముందు పళ్ళు, తినుబండారాలను ఏర్పాటు చేశారు. ఇతర మహిళలను సైతం పిలిచి ప్రసాదాన్ని ఇవ్వడం, మహా మంగళహారతి ఇచ్చి పసుపుకుంకుమలను అందించారు. మరికొందరు దేవికి ఇష్టమైన డబ్బును ఉంచి పూజించారు. వరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్దలతో కొలిస్తే ఐశ్వర్యం సిద్దిస్తుందని భక్తుల విశ్వాసం.

## కొల్హాపురం మహాలక్ష్మిని నాణ్యాలతో అలంకారం



అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త

రత్నగిరి గ్రామంలో వెలిసిన కొల్హాపురి మహాలక్ష్మిని వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేకంగా నాణ్యాలతో అలంకరించారు. దేవాలయం చుట్టూ మామిడి, అరటి తోరణాలను అలంకరించారు. వరలక్ష్మి వ్రతం రోజు దేవి పూజల్లో పాల్గొటే అన్ని శుభాలే జరుగుతాయని భక్తుల విశ్వాసం. దేవికి హారతులు పట్టి మహిళా భక్తులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలు

అమరాపురం ఆగస్టు 8 ప్రభాతవార్త



వరలక్ష్మివ్రతం దృశ్యం

మండల కేంద్రంలోని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం విజయ్ ఇంట్లో ఆ వరలక్ష్మి వ్రత వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు ప్రతి ఇంటి నుండి పాల్గొని వరలక్ష్మి మాతకు విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ప్రతి దేవాలయంలో కూడా వరలక్ష్మివ్రత వేడుకలను నిర్వహించారు. ప్రతిఇంటిలోనూ వరలక్ష్మి అమ్మవారిని ప్రతిష్టాపనచేసి విశేషపూజలను నిర్వహించారు. బసవనపల్లి గ్రామంలోని మహాలక్ష్మి మాత దేవాలయంలో విశేష పూజలు నిర్వహించారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఎమ్మెస్సార్, జిటిఎస్, టీ20 క్రికెట్..

మడకశిర టౌన్ ఆగస్టు 8 ప్రభాతవార్త.



మైదానంలో క్రికెట్ జట్టుతో ప్రజా ప్రతినిధులు, అభిమన్యు యూత్ అసోసియేషన్స్ సభ్యులు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెస్సార్ జి టి ఎస్, లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభం అయింది . అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ టోర్నీ నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఈకార్యక్రమనకి ముఖ్య అతిథులుగ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి .శ్రీనివాస్ మూర్తి, అర్బన్ సిఐ నగేష్ బాబు, న్యాయవాది రాధాకృష్ణ, మల్లికార్జున, డాక్టర్ కృష్ణమూర్తి, మండల కన్వీనర్ నాగరాజు, ,అసోసియేషన్ సెక్రటరీ నాగేంద్ర, వేణు, నాగరాజు, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్నారు. మొదటి మ్యాచ్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, అర్బన్ సీఐ నాగేష్ బాబు, న్యాయవాది రాధాకృష్ణ, అభిమన్యు యూత్ అసోసియేషన్ నిర్వాహకుడు నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ లు టాస్ వేసి ప్రారంభించారు. సిఐ నాగేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కొద్దిసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మొదటి మ్యాచ్ మడకశిర బెస్ట్ క్రికెటర్స్, హిందూపురం జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన మడకశిర బీస్ట్ క్రికెటర్స్ జట్టు 18.3 ఓవర్లలో 121 పరుగులకు అలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ చేసిన హిందూపురం జట్టు 15.1 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. మధ్యాహ్నం మడకశిర స్టార్స్, మడకశిర శ్రీ జట్లు తలపడగా అభిమన్యు యూత్ అసోసియేషన్ నాగేంద్ర, సభ్యుల ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు.

## గృహ విద్యుత్ వినియోగదారులకు డెవలప్మెంట్ చార్జీలపై 50 శాతము తగ్గింపు..!

### విద్యుత్ శాఖ ఏడి లక్ష్మీనరసింహారెడ్డి వెల్లడి...

ధర్మవరం రూరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త

పట్టణ గ్రామీణ ప్రాంతములలో గల గృహ విద్యుత్ వినియోగదారులకు తమ గృహము యొక్క విద్యుత్ చార్జిలపై డెవలప్మెంట్ చార్జిల మీద 50 శాతము తగ్గించబడునని విద్యుత్ శాఖ ఏడి. లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ గృహ విద్యుత్ సర్వీసు నంబరుకు మీరు స్వచ్ఛందంగా అదనపులోడు పెంచుకుంటే డెవలప్మెంట్ చార్జిల మీద ఖచ్చితంగా 50 శాతము తగ్గించబడునని తెలిపారు. గృహాలలో ఒక కిలో వాట్స్ నుండి 5 కిలో వాట్స్ వరకు విద్యుత్తును వినియోగిస్తున్నారని, ఈ వినియోగంలో ఒక కిలో వాట్స్ కు మొత్తము చార్జిలు 1900 రూపాయలు ఉంటుందని, ఇందులో 50 శాతం పోను కేవలం 1250 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రెండు కిలో వాట్స్ కు 4,100 రూపాయలకు బదులు తగ్గింపులో 2,450, మూడు కిలో వాట్స్ కు 6,300 రూపాయలకు బదులు తగ్గింపులో 3,650, నాలుగు కిలో వాట్స్ కు 8,500 కు బదులు తగ్గింపులో 4,850, అదేవిధంగా 5 కిలో వాట్స్ కు రూ.10,700 రూపాయలకు బదులు తగ్గింపులో రూ.6,050 లు మాత్రమే చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ చెల్లింపులు మీ సేవలో గాని, విద్యుత్ ఆన్లైన్ ద్వారా గాని చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశం కేవలం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. కమర్షియల్ వారికి ఎటువంటి పరిస్థితుల్లోనూ ఈ అవకాశం వర్తించదు అని ఆయన స్పష్టం చేశారు. గృహ విద్యుత్ వినియోదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన తెలిపారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలు

### ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీలు

రొద్దం, ఆగస్టు 8 ప్రభాతవార్త.



శీనాకాయల అలంకరణతో వడిసిలమ్మ అమ్మవారు

మండల వ్యాప్తంగా శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకున్నారు ప్రతి ఇంటిలో నూ వరమహాలక్ష్మి పూజా కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రతి ఇంటిలోనూ వరలక్ష్మి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక అలంకరణలతో ముస్తాబు చేసి పూజా కార్యక్రమాలు చేపట్టి వివిధ రకాల పిండి వంటలు నైవేద్యం గా ఏర్పాటు చేశారు ఇంటికి వచ్చిన మహిళలకు వాయనం ఇచ్చి పుచ్చుకొని తీర్థప్రసాదాలు పంచిపెట్టారు మండల కేంద్రమైన రొద్దంలో మాజీ జెడ్పిటిసిలు రొద్దం నరసింహులు ఈ చిన్నప్పయ్య పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించుకున్నారు.

## 108 మందికి సామూహిక వడి బియ్యం కార్యక్రమం





వడి బియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యాలు

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలం, బసంపల్లి గ్రామంలో సద్గురు శ్రీ యోగి నారేయన మటంలో శ్రావణ మాసం శుక్రవారం పురస్కరించుకొని 108 మందికి సామూహిక ఒడి బియ్యం కార్యక్రమం (ముత్తైదుభాగ్యం)జరిగింది. ఈసందర్భంగా ముత్తైదువులను 108 మందికి ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించి అనంతరం వారికి అన్నదాన కార్యక్రమం వందల మందికి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు బి.ఆదినారాయణ, జింకా రాజేంద్రప్రసాద్, ఓబులేసు, ఒంటికొండ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండలంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పూజలు





లక్ష్మివ్రతం పూజలు నిర్వహిస్తున్న అమ్మవారి దృశ్యాలు

చెన్నైకొత్తపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలలో మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం పురస్కరించుకుని మహిళలు వరలక్ష్మివ్రతం ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే, మహిళలు, తలంటి స్నానం ఆచరించి, ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి ఇంటిలో పూజ గదిలో వేదికను ఏర్పాటు చేసుకొని, వేదిక పైన కలశంపై టెంకాయ ఉంచి అమ్మవారి ప్రతిమను వివిధ రకాల పూలతో, ఆభరణాలతో, విద్యుత్ దీపాలతో, అందంగా అలంకరించారు. భక్తిశ్రద్ధలతో వండిన నైవేద్యం అమ్మవారికి సమర్పించి అమ్మవారి పూజకు చుట్టుపక్కల ఉన్నా ముత్తైదువు మహిళలను ఆహ్వానించారు, తదుపరి ముత్తైదువులకు పసుపు కుంకుమ, తోపాటు, తాంబూలం తీర్థప్రసాదాలను అందజేశారు.

## శ్రీ మహాలక్ష్మి కి ప్రత్యేక పూజలు

గుడిబండ ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మిదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎల్కె నరసింహప్ప, పూజారి నాగరాజు, శ్రీరామప్ప, క్రిష్ణమూర్తి, కుమార్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

03ATP08_03ATP08.qxd 08-08-2025 PM 11:23 Page 1



# గాయపడిన లేగదూడకు చికిత్స చేయించిన పోతుల గంగాధర్‌యాదవ్

తాడిపత్రిటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గత రెండు రోజుల క్రితం గాయపడిన లేగదూడకు బిజెపి జిల్లా గ్రంధాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్ చికిత్స చేయించారు. లేగదూడ కాలుకు గాయమైన విషయాన్ని తెలుసుకున్న పోతుల గంగాధర్‌యాదవ్ వెంటనే తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని గాయపడిన లేగదూడను రక్షించి వెటర్నరీ అసిస్టెంట్‌ను తీసుకొచ్చి దూడకు చికిత్స చేయించి అనంతరం శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి గోశాలకు తరలించారు. మూగ జీవాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఎంతైనా వుందని మూగజీవాలపై ప్రేమ ఆప్యాయత కలిగి వుండాలని ఆయన కోరారు.

తాడిపత్రి పట్టణంలోని గోవుల యజమానులు దయచేసి గోమాతలను రోడ్లపై వదల వద్దని రోడ్లపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని దయచేసి రోడ్లపై విడవకుండా తమ పశువులను తమ ఇళ్ల వద్దనే కట్టేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చేనేత సెల్ నారాయణస్వామి, అనంత శివారెడ్డి, భూపాల్, విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



లేగదూడకు చికిత్స చేయిస్తున్న దృశ్యం

# ఎన్ఆర్ఇజిఎస్ పనులపై గ్రామస్థాయి గ్రామసభ

పుట్లూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని అరకటివేముల గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ పనులపై శుక్రవారం గ్రామస్థాయి గ్రామసభను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలో సెంట్రల్ స్కీం ద్వారా జరిగిన 11 శాఖలకు సంబంధించిన పనులను నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం మెంబర్స్ డాక్టర్ సాంబ శివరావు, అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ సబ్బటి నవ్యలు పరిశీలించారు. ఇందులో భాగంగా ఎన్ఆర్ఇజిఎస్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సచివాలయంలో 7 రిజిస్టర్లు జాబ్ కార్డ్స్, వర్క్ ఫైల్స్ వెరిఫికేషన్ చేశారు. అనంతరం సచివాలయంలో అన్ని శాఖలతో సమీక్షించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో గ్రామసభ నిర్వహించి అన్ని శాఖలకు సంబంధించిన లబ్ధిదారులతో మాట్లాడారు. అదేవిధంగా హౌసింగ్ శాఖకు సంబంధించిన ఇళ్లను వెరిఫై చేయడం జరిగింది. గ్రా మ పంచాయతీలో అందిస్తున్నటు వంటి అన్ని రకాల పెన్షన్లకు సంబం ధించి కొంత మంది పెన్షనర్లతో మాట్లాడారు. ఐకెపికి సంబం ధించి లబ్ధిదారులతో గ్రామ సభలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచు, క్లస్టర్ ఏపిడి పుల్లారెడ్డి, చెన్నకేశవులు, ఇఒఆర్‌డి శివ ప్రసాద్, ఏపిఒ తులసిప్రసాద్, ఇసి అజన్‌కు మార్, పిఆర్‌ఏఇ నరసింహారెడ్డి, హౌసింగ్ ఏఇ, ఐకెపి ఎపిఎం వెంకట రామిరెడ్డి, రెవెన్యూ శాఖవారు, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు.




గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

# విశేష అలంకరణలో శ్రీరాజరాజేశ్వరిదేవి



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం



శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వున్న పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు శుక్రవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకుని ఉదయం అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పహారాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ గ్రామలింగేశ్వరస్వామికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

# నేడు సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీలక్ష్మీసత్య నారాయణస్వామి, శ్రీఉమాసహిత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో శనివారం సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని హాజరైన దంపతుల చేత అర్చకులు రామకృ ష్ణశర్మ సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని చేయించనున్నారు. శ్రీసత్య నారాయణస్వామి వ్రత విశిష్టత గురించి అర్చకులు పాల్గొన్న దంప తులకు కథల రూపంలో వివరించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం శ్రీగణపతి పూజ, శ్రీలక్ష్మీసమేత సత్యనారాయణస్వామికి పంచామృతా భిషేకాలు, స్వామివారికి పంచ సూక్తములతో క్షీరా భిషేకం, అనంతరం స్వామివారికి తులసి దళాలతో సహస్ర నామా ర్చన, శ్రీలక్ష్మీ అమ్మవారికి గులాబి పుష్పాలతో సహస్ర నామార్చన, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అదే విధంగా శ్రీసాయి భక్త బృందం మహిళలచే శ్రీలలిత సహస్రనామ పారాయణ ము నిర్వహించనున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నారు.



శ్రీలక్ష్మీ సత్య నారాయణస్వామి

# కత్తిమానుపల్లిలో రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో

యాడికి, ఆగస్టు 8 ప్రభాతవార్త

యాడికి మండలం కత్తిమానుపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు మండల వైసిపి నాయకులు శుక్రవారం రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నాయకులు ప్రజల వద్దకు వెళ్లి జగనన్న సిఎంగా వున్నప్పుడు అన్ని పథకాలు సక్రమంగా వాలంటీర్ల ద్వారా అందించేవారని ఇప్పుడు ఏ పథకం కావాలన్నా మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్యలు తీరడం లేదని బాధపడుతున్నారు. ముఖ్యంగా మహిళలకు మహిళా సంఘం రుణమాఫీ, సున్నావడ్డీ, 45 సంవత్సరాల డబ్బులు పడేవి ఇప్పుడు అవన్నీ ఏమి లేవని వాపోయారన్నారు. తిరిగి ఈ పథకాలు కొనసాగాలంటే సిఎంగా జగనన్నే గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ ఎం.సంజీవరాయు డు, చంద్రశేఖ ర్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి, లోకేశ్వరరెడ్డి, చంద్రారెడ్డి, సునీల్‌రె డ్డి, సుధాకర్, శ్రీనాథ్, రాముడు, పుల్లయ్య, కృష్ణరెడ్డి, నరే ష్, చిన్న శ్రీరాములు, నారాయణ, వెంకటరామిరెడ్డి, దేవనాథరెడ్డి, బాలన్న, వెంకట రాముడు, కంబగిరి రాముడు, కృష్ణరెడ్డి, ఆదినారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

# ఆడపడుచులకు ఐశ్వర్యం, సౌభాగ్యం అందించే పండుగ వరలక్ష్మి వ్రతం



ఓబుల రెడ్డి పల్లెలో అమ్మవారిని అలంకరిస్తున్న దృశ్యం ::

తలుపుల, ఆగస్టు 08, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా సుకుమారం రోజు ఆడపడుచులు ఐశ్వర్యం సౌభాగ్యం అందించాలని వరలక్ష్మి వ్రతం పండుగను ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు ఉదయం తెల్లవారుజామునే తలస్నానం చేసి ఇంటిల్లిని శుభ్రపరిచే అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కొత్త బట్టలు, ఆభరణాలు,కుంకుమ, పూలతో అలంకరించి అక్షింతలు,చందనం, కుంకుమ, సింధూరం సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించారు. సకల సౌభాగ్యాలు, సిరిసంపదలు కలుగజేయాలని అమ్మవారిని వేడుకున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అమడగూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని కూటగాళ్ల 132 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జె.మోసెస్ తెలిపారు. ఈ సందర్భంగా అమడగూరు మండలంతో పాటు కదిరి పట్టణం, కదిరి మున్సిపాలిటీ, ముదిగుబ్బ, తలుపుల, గాండ్లపెంట, ఎన్‌పికుంట, ఒడిసి, నల్లమాడ మండలాలకు శనివారం ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఆదరణ సేవా హోమ్ విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ







స్కూల్ బ్యాగులను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఆగష్టు 8 ప్రభాతవార్త

ఈరోజు అనంతపురం పట్టణంలోని చంద్రయాన్ సేవా సమితి అధ్యక్షులు మోచి చంద్రశేఖర్ గారు, ఆజాద్ నగర్ లో ఉన్నటువంటి ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించబడుతున్న ఆదరణ సేవా హోమ్ లో ఉండి చదువుకుంటున్నటువంటి 24 మంది పేద మరియు గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ..10,000/ రూపాయల విలువ చేసే స్కూల్ బ్యాగులను దాత మహబూబ్ నగర్ వాస్తవ్యులు చంద్ర కిచెన్ వరల్డ్ నిర్వాహకులు ఐందల చందప్ప గారి కుటుంబ సభ్యుల తరపున అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చంద్రయాన్ సేవా సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్ గారు, హాజీపీరా గారు, హజరత్ ఆలమా మోలానా హాఫీజ్ ఖాజీ జాహిద్ హుస్సేన్ షా గారు, ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, శ్రీమతి ముంతాజ్, హోమ్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# గో సేవ.. వానరుసేవ.. యాచకులకు అన్నదానం..

అనంతపురం కల్చరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త

శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని అనంతపురం గోశాలలో గోసేవతో కార్యక్రమాన్ని ప్రారంభించి జనసేన పార్టీ నగర కార్యదర్శి కొత్తచెరువు విశ్వనాథ్(స్వామి) మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. పెన్నాహోబిలం, ముచ్చుకోట, కనుమ, బుక్కరాయసముద్రం దేవరకొండ, శింగనమల దుర్గాంజనేయ స్వామి దేవాలయం తదితర ప్రాంతాల్లో వానరులకు అరటి పండ్లు, తాగునీటిని అందించారు. అనంతరం యాచకులకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో పవన్, సాయి కృష్ణ, మల్లికార్జున, ఓబులేసు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

నంబులపూలకుంట, ఆగస్టు 8 ప్రభాతవార్త

కుటాగుల్లా 132 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా నేడు అనగా 09-08-2025 తేదీన ఉదయం 09 గంటల నుంచి సాయంత్రం 05 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలదు. కావున వినియోగదారులందరూ సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోరారు.

# సిపిఐ పార్టీ నియోజకవర్గం కార్యవర్గ సభ్యునిగా విటి రామాంజనేయులు

పుట్లూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

సిపిఐ పార్టీ శింగనమల నియోజకవర్గం కార్యవర్గ సభ్యునిగా విటి రామాంజనేయులును ఎన్నుకున్నారు. రెండు రోజుల క్రితం శింగనమల నియోజకవర్గంలోని మండల కేంద్రంలోని శ్రీవాసవి ఫంక్షన్ హాల్‌లో జరిగిన 11వ మహాసభల్లో విటి రామాంజనేయులును నియోజకవర్గం కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎంపిక చేసినందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పాలెం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జున, నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. తనపై నమ్మకంతో తనను నియోజకవర్గ కార్యవర్గంలో అవకాశం కల్పించినందుకు వారి నమ్మకాన్ని నిలబెడుతూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని అలాగే శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండలానికి ఇన్‌చార్జ్‌గా కేటాయించినందుకు యల్లనూరు మండల ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో వుండి నిరంతరం ప్రజాసేవ కోసం పాటుపడతానన్నారు. నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలియచేశారు.




విటి రామాంజ నేయులు

# ఘనంగా వరలక్ష్మీ వ్రతం



వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

అమడగూరు మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకుని వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని లక్ష్మీదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ పిండి పదార్థాలు వైవేద్యంగా పెట్టి వివిధ పండ్లతో అలంకరణలు చేపట్టారు. అనంతరం విచ్చేసిన ఆడపడుచులకు పసుపు కుంకుమ తాంబూలం గాజులు సమర్పించి అన్నప్రసాదాలు పంచి పెట్టారు. ఈ వేడుకల్లో గణపతి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుస్తులు పంపిణీ




ఆశ్రమానికి దుస్తులు అందచేసిన దృశ్యం

అమడగూరు. ఆగస్టు 8 ప్రభాతవార్త

అమడగూరు మండలం గుండువారిపల్లి పంచాయతీ గాజులపల్లి గ్రామంలోని శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు తలుపుల మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి గంగిరెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులైన కుమార్తెలు నాగశిల్ప, ధనలక్ష్మి, శ్రీతేజ, శ్రీనిధి, గీతారెడ్డి, కుమారులు రామాంజి కలసి ఆశ్రమంలో వున్న వృద్ధులకు చీరలు, పంచెలు, టీషర్ట్, షార్ట్స్ అందచేశారు. తమ వంతు సహాయం ఎల్లవేళల చేస్తామని వారు తెలియచేశారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకు రాలు అరుణజ్యోతి మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పెద్దాయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆశ్రమం తరుపున ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని తెలియచేశారు.

CHANGE OF NAME

I, PIDATHALA DEVARATHNAM, Son of P.Yesaiah, Residing at D.No 9/276, Horeb Church Compound, Gooty R.S. Gooty, Anantapuramu Dist, A.P. 515402 has Changed my name from PIDATHALA DEVARATHNAM (Old Name) to P.D. RATHNAM (New Name) Shall Henceforth be known as P.D. RATHNAM, Son of P.Yesaiah For All Purposes

04ATP08_04ATP08.qxd 08-08-2025 PM 10:44 Page 1



# ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం

### ఆ మహిళను పోలీసులు విచారించాల్సినా పేరు చెప్పి బెదిరిస్తే.. ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే చాలాసార్లు చెప్పారు

### - రాజకీయ పబ్బం కోసం ఇలా చేస్తున్న వారు మూల్యం చెల్లించుకుంటారు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేయిస్తున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయం లో శుక్రవారం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహలు టీడీపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేని విషయాల్లో ఆయన పేరు వాడుతూ గత కొన్ని రోజులుగా రాజకీయ కుట్రలు చేస్తున్నారన్నారు. నిన్నటి గురువారం ఓ మహిళ తమ స్థలం వివాదంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన బంధువుల పేర్లు చెప్పడం సరైంది కాదన్నారు. ఆమెకు అధికారులు ఎవరూ న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఉంటే దానిపై కచ్చితంగా స్పందించేవారన్నారు. కానీ ఎవరో సబ్ రిజిస్ట్రార్ చెప్పారని ఎమ్మెల్యే, ఆయన వర్గీయుల పేర్లు ఎలా చెబుతారన్నారు. తన పేరు చెప్పి బెదిరిస్తే నా దృష్టి తీసుకురావాలని.. ఇప్పటికే ఎమ్మెల్యే దగ్గుపాటి చాలా వేదికలపై చెప్పా రని గుర్తు చేశారు. ఒకవేళ సబ్ రిజిస్ట్రార్ అలా చెప్పి ఉంటే ఎందుకు ఎమ్మెల్యే వద్దకు రాలేదని.. లేదా పార్టీ పెద్దలకు ఎందు కు చెప్పలేదని ప్రశ్నించారు. ఆమె వెనుక కొందరు వ్యక్తులు ఉండి.. ఇలాంటి మాటలు మాట్లాడి ంచారన్నారు. పోలీ సులు వెంటనే ఆమెను విచారించి..దీని వెనుక ఎవరు న్నారో బయటపెట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్ని రోజులుగా ఇలాంటి దుష్ప్ర చారం చేయిస్తూనే ఉన్నారని.. ఇక మీదట ఇలాంటి వాటిని ఉపేక్షించమన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు ఈడిగ నాగభూషణం, రూపనగుడి రవి రాయల్, జయరాం నాయక్, కంటాదేవి, సుంకన్న, చందు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పై విజలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురము ఉమ్మడి జిల్లా ప్రాంతీయ నిఘా అధికారి శ్రీ.శి.గి.తి. ప్రసాద్ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులతో కలసి విజలెన్స్ అధికారులు, అనంతపురము జిల్లా, తాడిపత్రి టౌన్ నుండి బుగ్గకు పోవు రోడ్డు లో సజ్జలదిన్నె క్రాస్ వద్ద వాహన తనిఖీ చేసి కర్ణాటక రాష్ట్రమునకు అక్రమ రవాణా చేయుచున్న 147.40 క్వింటాల్స్ అనగా 295 బ్యాగులు పిడిఎస్ బియ్యముతో పాటు తిశి39జుదీ0894 నెంబర్ గల ఐచర్ వాహనమును జప్తు చేసి ఈసీ యాక్ట్,1955 నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకొను నిమిత్తం తాడిపత్రి మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మరియు సి ఎస్ డి టీ ఆధ్వర్యంలోస్వాధీనపరచడం స్వాధీన పరిచయం అన్నారు. నిందితులు ఎల్లనూరు గ్రామం నివాసులు డ్రైవర్ చాపల నాగేంద్ర , క్లీనర్ పాపినేటి సురేష్ , తాడిపత్రి టౌన్ లో నివాసం ఉంటున్న బియ్యము యజమాని సోమన్నగారి నాగార్జున, మరియు వాహన యజమాని చర్మాల రామచంద్ర, సింగనమల మండలం, తాడిపత్రి పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయి ంచడమెనది. ప్రభుత్వం ద్వారా ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్య ంను అక్రమంగా సేకరించడం, నిల్వ ఉంచడం, ఇతర ప్రదేశాలకు తరలించి వ్యాపారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోన బడతాయని శ్రీ.శి. గి.తి. ప్రసాద్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో శీ। , గి.వెంకటప్ర సాద్; ఏవోరి. వా సుప్రకాష్; సి ఎస్ డి టి పి.మల్లేష్ ప్రసాద్, మరియు తాడిపత్రి తహశీ ల్దారు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



పిడిఎస్ బియ్యం వాహనాన్ని పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

# సీహెచ్సీ అభివృద్ధికి ఎమ్మెల్యే గుమ్మనూరు కృషి

### - అబివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ - బయో కెమిస్ట్రీ పరికరానికి మరమ్మత్తు

పామిడి ఆగస్టు 08: ప్రభాతవార్త

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎనలేని కృషి చేస్తున్నారని అబివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజ గోపాల్ పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు రూ.25 లక్షల విలువచేసే బయో కెమిస్ట్రీ పరికరానికి మరమ్మత్తు చేయించి శుక్రవారం నుండి విని యోగంలోకి తీసుకొచ్చారు. బయో కెమిస్ట్రీ పరికరం మూలపడిందని పరికరానికి మరమ్మత్తు చేయించటం ద్వార ఉపయోగంగా ఉంటుందని అబివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్, వైద్యులు డాక్టర్ శివకార్తీకరెడ్డి అభివృద్ధి కమిటీ చైర్మెన్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకురావటంతో స్పదించిన ఆయన ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఉన్నతాధికారులకు తెలియజేశారు. దీంతో అధికారులు కెమిస్ట్రీ పరికరానికి మరమ్మత్తు చేయించి వినియోగంలోకి తీసుకురావటం శుభపరి ణామం. చిలకల రాజ గోపాల్ మాట్లాడుతూ దాత ల సహకారంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతామ న్నారు. రోగులకు మెరుగైన వైద్యసేవలను అందిస్తున్న వైద్యులు ఆపరేషన్లను సైతం ఇక్కడే చేస్తు ఒడటం గర్వకారణం అని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



బయో కెమిస్ట్రీ పరికరానికి మరమ్మతు చేయించిన దృశ్యం

## శింగనమల తాలూకా పంచాయితీరాజ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక



పంచాయితీరాజ్ నూతన కార్యవర్గంకు ఎంపికైన ఉద్యోగులు

శింగనమల, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం శింగనమల తాలూకా యూనిట్ ఎన్నికలు శుక్రవారం మండల కేం ద్రంలోని ఎంపిడిఓ కార్యాల యం లో సమావేశం ఏర్పాటు చేసుకుని ఏర్పాటు చేసుకునా న్రు. ఈ ఎన్ని కలకు ఎన్నికల అధికారిగా మం డల విద్యాధికారి నర సింహరాజు వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. సంఘం అధ్యక్షులుగా పరిపాలన అధికారి ఎంపిపి గార్ల దిన్నె ఇ.బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులుగా సీనియర్ సహాయకులు ఎంపిపి నార్పల, ఎన్ఎం సుబహాన్, ప్రధాన కార్యదర్శి ఎంపిపి శింగనమల, జూనియర్ సహాయకులు ప్రతాప్, సంయుక్త కార్యదర్శి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సలకం చెరువు, రికార్డు అసిస్టెంట్ ఎం.కృష్ణయ్య, ట్రెజరర్ ఎంపిపి శింగనమల, టైపిస్టు ఎం.నిర్మలాదేవి, జిల్లా కౌన్సిల్ మెంబర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ల్యాబ్ అసిస్టెంట్ బి.కృష్ణయ్య, జిల్లా కౌన్సిలర్-2 జూని యర్ సహాయకులు ఎంపిపి గార్లదిన్నె నరేంద్రబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# క్యాన్సర్ తో హోంగార్డు మృతి

### నివాళులు అర్పించిన ఆర్ ఎస్ఐ, హోం గార్డులు

### పోలీసు అధికారులుసంతాపం తెలియజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీస్ ఎంటి సెక్షన్ విభాగంలో తాడిపత్రి రూరల్ పిఎస్ నందు డ్రైవర్ గా పనిచేస్తున్న హోంగార్డు నాగరాజు గురువారం రాత్రి క్యాన్సర్ తో హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంతాపం వ్యక్తం చేయ డంతో పాటు అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. తాడిపత్రి లో ఉంచిన మృతదేహాన్ని ఆర్ ఎస్ ఐ జాఫర్ ఏఆర్ఎస్ఐ నాగేశ్వరరావు మరియు పి ఎల్ సి నారాయణస్వామితో పాటి తోటి హోంగార్డ్స్ సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు.



మృతుడికి సంతాపం వ్యక్తం చేసిన పోలీసులు

## కమ్యూనిస్టు యోధుడు ఎం.వి.రమణ ఆశయాలను కొనసాగిస్తాం -ప్రథమ వర్ధతి సభలో వక్తలు



ఎం.వి.రమణ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు


అనంతపురం, ఆగస్టు08 ప్రభాతవార్త

సిపిఐ సీనియర్ నాయకుడు, పోరాటాల యోధుడైన ఎం.వి. రమణ ఆశయాలను కొసనాగి స్తామని పలువురు వక్తలు పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయ కులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగర కార్య దర్శి శ్రీరా ములు అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి సి.జాఫర్, కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణస్వామి, రాజారెడ్డి, బి.రమణయ్య, సి.లింగమయ్య, రాజేష్‌గౌడ్, సంతోష్‌కుమార్, పద్మావతి, నాగరాజు, రాష్ట్ర నాయకులు జాన్సన్‌బాబులతో పాటు ఎం.వి. రమణ కుమారుడు, న్యాయవాది వేణుగోపాల్‌లు మాట్లాడుతూ పేద ప్రజల కోసం అహర్నిశలు చిత్తశుద్ధితో, నీతి నిజాయితీగా పార్టీని నిరంతరం బలపరు స్తూ పేదల పక్షపాతిగా వ్యవహరించిన ఎం.వి.రమణ మృతి పార్టీకి తీరనిలో టని, ఆయన ఆశయాలను కొనసాగి స్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయస్వామి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, కార్యవర్గ సభ్యు లు అల్లీపీరా, టి.వి.టవర్ శ్రీనివాసులు, చాంద్‌బాషా,రాజు, నాగప్ప, ఎఐవై ఎఫ్ శ్రీనివాస్,మహిళా సమాఖ్య నాయకులు యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కొంత కాలంగా కాలనీ వాసులు తాగునీటి సమస్యతో తీ వ్రంగా ఇబ్బంది పడుతు న్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్ల డంతో వెంటనే ఆమె స్పందించి కాలనీలో శాశ్విత నీటి పరిష్కారం చూపాలని, తక్షణమే నూతన బోరు వేసి సమస్యను తీర్చాలని అధికారులకు ఆదేశాలు జా చేశారు. వెంటనే అధికారులు బోరు వేయించడంతో పుష్కలంగా నీరు పడ్డాయి. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చొరవతో తాగునీటి సమస్యపరిష్కారం అయిందని, ఎస్సీ కాలనీ వాసులకు ఎన్నో ఏళ్ల కల ఫలించినందుకు వారు ఆనందం వ్యక్తం చేస్తూ నూతన బోరు వేయించినందుకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి, మండల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.



ఎస్సీ కాలనీలో బోరు వేస్తున్న దృశ్యం

# ఆడబిడ్డలకు అండగా ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ

అనంతపురం రూరల్, అగస్ట్ 08 ప్రభాతవార్త :

ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో భవన మరియు,ఇతర నిర్మాణ కార్మికరంగాలలో పని చేస్తున్న అక్కచెల్లమ్మలకు,అన్న తమ్ముళ్ళు కు ఇన్సూరెన్స్ భద్రత కల్పించాలని ఉద్దేశంతో రాఖీ పండగ సందర్భంగాసోదర ,సోదరీమణుల మధ్య అనుబంధాన్ని గుర్తుచేసుకునిసందర్భం ,సోదరుడు తన సోదరితో రాఖీ కట్టించుకుని ఆమె రక్షణ కోసం హామీ ఇస్తారు ,కానుకను బహుకరిస్తారు అయితే సోదరికి కేవలం సాంప్రదాయ కానుకలు ఇవ్వడంతోనే సరిపెట్టుకోవద్దు తనకు భరోసాలు అందించేలా ఆర్థిక బహుమతులు ఇవ్వడం ద్వారా భవిష్యత్తుకు భరోసా కల్పించవచ్చు. అనే ఆలోచన తో లీలీలీ సేవా సంస్థ, సోదరీ సోదరీమణులకు భద్రత కల్పించాలని ఉద్దేశంతో రాఖీ పండగ పురస్కరించుకొని 2వ విడత సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కార్మికుల బోర్డు నందు సభ్యులు గా చేర్చుటకు ఎంఎస్ఎస్ సేవా సంస్థ 5 సంవత్సారాలు కు ప్రీమియం చెల్లించి రుద్రంపేట పంచాయతీలో ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాన్ని రుద్రంపేట పంచాయతీ గ్రామ ప్రజలు కు లీలీలీ సేవా సంస్థ ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమం జరుగుతున్నది, ఇందులో నమోదు అయిన వారికి కార్మికుల, కూతురు వివాహానుక క్రింద 20,000( వివాహ తేదీ నుండి ఆరు నెలల లోపు అప్లై చేసుకోవాలిమహిళ కార్మికుల ప్రసూతి సహాయం, 2కాన్పులు వరకు క)ఒక కాన్పు కు 20,000 రూపాయలు కార్మికుల సాధారణ మరణం జరిగితే 60,000 రూపాయలు కార్మికుల దహన సంస్కార ఖర్చులు కు 20,000 రూపాయలు కార్మికులు పని ప్రదేశం లో ప్రమాదావ శాస్తు మరణిస్తే 5లక్షలు వరకు భీమా భద్రత ఉంటు ంది, కానుక రుద్రంపేట పంచాయతీ 18నుండి 60సంవత్సరాల మధ్య వయస్సు వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎంపీటీసీ మహబూబ్ భీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి, కమిటీ సభ్యులు రుద్రంపేట ప్రజలు ఉపయోగించుకోవా లన్నారు.



మాట్లాడు తున్న ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్.

# రద్దు చేసిన ఓటర్ల లిస్టును సుప్రీంకోర్టుకు అందజేయాలి.

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ డిమాండ్

ధర్మవరం రూరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త

బీహార్లో జరిగిన ఓటర్ల రద్దును నిరసిస్తూ పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగినది ఈ సందర్భంగా కామ్రేడ్ రాంభూపాల్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల సందర్భంగా దాదాపుగా 80 లక్షల మంది ఓట్లను గల్లంతు చేయడం జరిగినదని గల్లంతైన ఓటర్స్ లో ఎక్కువమంది బడుగు బలహీన వర్గల ప్రజలు బిసి వర్గ ప్రజలు మైనార్టీలు వలసలు వెళ్లిన ప్రజలు ఉన్నారని ఎన్డీఏ కూటమి ప్రభు త్వానికి వ్యతిరేకంగా ఓట్లు నమోదు అయితాయమని అనుమానంతో అర్హులైన ఓటర్లను అందర్నీ ఓటర్ల లిస్టులో నుంచి తొలగించడం జరిగినదని తొలగించిన ఓటర్ల వివరాలను సుప్రీంకోర్టు కు అందించాలని అధికారులు ఆదేశాలు ఇచ్చినప్పటికీ స్పందించకుండా సమయం సరిపోదని తెలపడంలో అధికార పార్టీ హస్తము ఉన్నదని ఇటువంటి విధానా లను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరిం చడం జరిగినది. ఈ కార్యక్రమ ంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న ఈ ఎస్ వెంకటేష్ జెడ్ పి శ్రీనివాసులు దిల్షాద్ లక్ష్మీనారాయణ సిపిఎం పార్టీ నాయకులు ఏ మారుతి జేవీ రమణ ఎల్ ఆదినారాయణ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు



నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

# హంద్రీనీవా కాలువ పనులను శరవేగంగా పూర్తి చేయండి - జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 08, ప్రభాతవార్త ప్రతినిధి:

హంద్రీనీవా కాలువ పనులను శరవేగంగా పూర్తి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించ ారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ప్యాకేజి 4 లోని సొరంగం (358.000కి . మీ.నుండి 360.100కి.మీ.) చివరి భాగం నందు జరుగు పనులను సుమారుగా 600మీ. మేరకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భ ంగా మట్టి పని, ఎస్ ఎఫ్ ఆర్ సి, లైనింగ్ పనులు ఎంతవరకు జరిగాయని అదికారులను అడిగి తెలుసుకోన్నారు. కాలువ యొక్క వివరములు తెలు సుకొని క్రిందకు అనగా పుంగనూరు బ్రాంచ్ కాలువ మరియు కుప్పం బ్రాంచ్ కాలువ కు నీరు పంపుటకు సిద్ధంగా ఉండ మని ఆజ్ఞాపించారు. కాలువ లోని మరియు కాలువ గట్టున ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని ట్రాన్స్కొ ఎస్ఇ నీ ఆదేశించారు. పై చెప్పిన పనులు ఆగష్టు 15 లోపల పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ ఎ .రాజా స్వరూప్ కుమార్ , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇ ఇ ఎస్. మురళి ట్రాన్స్కొ ఎస్సీ, ఈ ఈ లు, ఇరిగేషన్ అధికారులు, బిఎస్ ఆర్ ఏజెన్సీ డైరెక్టర్ జి. పూర్ణ ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ ఏఈ సంపత్ కుమార్, తదితరులు పాల్గొనడం జరిగినది.





హంద్రీనీవా కాలువ పనులను పరి శీలిస్తున్న జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

# కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుకు ఘన సన్మానం

### - తెలుగుదేశం పార్టీ గౌరవాన్ని ఇనుమడింప చేస్తాం

### - డైరెక్టర్లు నిజాం, ప్రవీణ, వడ్డే మస్తానమ్మ

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 8, ప్రభాతవార్త :

పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మార్కెట్ యార్డ్ కమిటీ నూతన డైరెక్టర్లుగా ఎంపికైన టిడిపి నాయకులు షేక్ నిజాం, బుద్దల ప్రవీణ గోపినాథ్‌రెడ్డి, వడ్డే మంకముతక మస్తానమ్మలను టిడిపి నాయకులు, వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. టిడిపి నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, బాలక్రిష్ణారెడ్డి, వడియ రాజుల మండల సంఘం అధ్యక్షుడు ఇడగుట్ట ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు డండగల చన్నకేశవులు, గౌరవ అధ్యక్ష, సలహాదారులు ఇడగుట్ట వీరాంజనేయులు, కుంచెపు శ్రీనివాసుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అభయాంజనేయస్వామి ఆలయం వద్ద వడ్డే మస్తానమ్మ, షేక్ నిజాం వలీ ఇంటి వద్ద షేక్ నిజాంవలీ, వేమారెడ్డిపల్లిలోని ప్రవీణ స్వగృహం వద్ద బుద్దల ప్రవీణాగోపినాథ్‌రెడ్డి దంపతులకు శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదువులు పొందాలని శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా డైరక్టర్లు షేక్ నిజాం, బుద్దల ప్రవీణగోపినాథ్‌రెడ్డి, వడ్డే మంకముతక మస్తానమ్మలు మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం కోసం ఎన్నికల సందర్భంగా అంకితభావంతో పనిచేశామన్నారు. కష్టపడి పనిచేయడాన్ని పార్టీ అధిష్టానం గుర్తించి మాకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎంపిక చేసిందన్నారు. ఏనాడూ పదవులు ఆశించి పనిచేయలేదన్నారు. పదవి ఏ స్థాయి అన్నది కాకుండా గుర్తింపే ప్రాముఖ్యంగా భావిస్తున్నామ న్నారు. ఈ పదవి మాకు మరింత బాధ్యత పెంచిదందన్నారు. చిత్త శుద్ధితో పనిచేసి ఇటు పార్టీ ప్రతిష్టను ఇనుమడింప చేసి పార్టీకి వన్నేతెచ్చేలా, అందరూ మెచ్చేలా ముందుకు వెళతాం అన్నారు. మా ఎంపికకు తోడ్పాటు నందించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. పార్టీకి కష్టపడ్డవారిని తప్పక గుర్తిస్తుంది అందుకు తామే నిదర్శమన్నారు. కనుక ప్రతి కార్యకర్త స్వలా భాపేక్ష చూడకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు ఇర్షాద్, డీలర్లు జయరామిరెడ్డి, ఆవుల గంగులప్ప, వడ్డెర సంఘం నాయకులు డ్రైవర్ జయచంద్ర, విజయ్‌కుమార్, వెంటేష్, నారాయణ, బ్యాంకు శ్రీను, నాగరాజు, వైభవి ఆంజి, కుంచెపు ఆంజినేయులు, గంగరాజు, చంద్ర, కేశవ, యం చన్నకేశువులు, శివ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



డైరెక్టర్లను సన్మానిస్తున్న నాయకులు

# ఘనంగా బళ్లారి వారి నూతన గృహ ప్రవేశం

అనంతపురం కల్చరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం బళ్లారి బైపాస్ రోడ్డు శేషాద్రి నగర్ ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నూతనంగా నిర్మించిన స్వగృ హం లోకి అశ్విని కుమార్, జనసేన పార్టీ యువ నాయకులు బళ్లారి అనిల్ కుమార్ దంపతులు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గృహప్రవేశం చేశారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, నగ ర ప్రముఖులు, బలిజ సంఘాల నాయకులు, బంధుమిత్ర శ్రేయోభిలాషులు హాజరై శుభాభినందనలు తెలిపారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## సిఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయీ బ్రహ్మణులు

ఆత్మకూరు, ఆగష్టు 8 ప్రభాతవార్త

నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ నిర్ణయంపై నాయీ బ్రాహ్మణులు హర్షంవ్యక్తం చేశారు. రాష్ట్ర టిడిపి నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్ ఆధ్యర్యంలో మండల నాయీ బ్రా హ్మణులు సియం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్య మంత్రి చం ద్రబాబు నాయు డు నాయీ బ్రాహ్మణలకు సేవింగ్ సెలూన్లు కు 200 యూనిట్ ఉచిత విద్యుత్ పై జీవో జారీ చేయడంతో హర్షవ్యక్తం చేశారు.తెదేపా గతంలో ఆదరణ పథకం ద్వా రా పనిముట్లు, సబ్సిడీతో వా యిద్య కాళాకారులకు వాయిద్య పరికరాలు అందించి నాయీ బ్రాహ్మణల ఆర్థికాభివృద్ధికి తోడ్పాతుందన్నారు.దేవా లయాల కమిటీలో నాయీ బ్రాహ్మ ణులకు కమిటీ సభ్యులుగా చేయడంపై కమిటీ వేయడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్ అందించినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్, విద్యు త్ శాఖమంత్రికి,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయీ బ్రాహ్మణ సంక్షేమ అధ్యక్షు డు సర్థానప్ప,తిప్పేస్వామి,శ్రీరాములు, ప్రసాద్,సతీష్,శ్రీనివాసులు, ఫణీభూ షణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిక్షేషం చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాడికి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఏఇ విజయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయలచెరువు 33 కెవి ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు యాడికి మండలంలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# హల్ది వేడుకకు ప్రముఖుల హాజరు



వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి, తదితరులు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని అమృత గార్డెన్‌లో శుక్రవారం జరిగిన రాజ్ న్యూస్ అనంతపురం స్టాపర్ కోన వీరశేఖర్‌రెడ్డి కుమార్తె హారిక రెడ్డి, ప్రశాంత్‌కుమా ర్‌రెడ్డిల హల్ది వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజర య్యారు. ఈ వేడుకకు ఓసి ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.కరుణాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బుర్ర జయవర్ధన్‌రెడ్డి, తాడిపత్రి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బోగాతి నారాయణరెడ్డి, రూపాయి డాక్టర్ చామల వెంకటఅనిల్‌ప్రసాద్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి, పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి, అయూ బ్‌బాష, పెద్దపప్పూరు ఎంపిపి బొందలదిన్నె రామయ్య, ఆలూరు రామేశ్వ ర్‌రెడ్డి, పెద్దపప్పూరు మండల కన్వీనర్ అమర్నాథ్‌రెడ్డి, స్లాబ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటకృష్ణారెడ్డి, ఓబులేష్‌రెడ్డి, తాడిపత్రి మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, మేడికుర్తి సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, బిజెపి నాయకులు అంబటి రామకృష్ణారెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, ఏపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపటి రామాంజనేయులు, బిఆర్‌కె స్టాఫ్ రిపోర్టర్ ప్రకాష్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ

పుట్లూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని కోమటికుంట్ల గ్రామానికి చెందిన నబ్బూరి నాగేశ్వరమ్మ అనే మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఇరువురు వ్యక్తులు పుట్లూరు వైపు నుండి వచ్చి కోమటికుంట్లలోని మహిళ మెడలోని 3 తులాల బంగారు గొలుసును అపహరించారు. దీంతో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సిఐ సత్యబాబు, యల్లనూరు ఎస్ఐ రామాంజనేయరెడ్డి, పుట్లూరు ట్రైనీ ఎస్ఐ రామకృష్ణ బాధితురాలి నివాసానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సిసి కెమెరాలు వుండవని మహిళలు అప్రమత్తంగా వుండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు తెలియచేశారు.



బాధితురాలిని వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

## వైకాపా ఆధ్వర్యంలో రీకాల్ మేనిఫెస్టో కార్యక్రమం

యల్లనూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని పాతపల్లి, జంగంపల్లి, వెంకటాద్రిపల్లి గ్రామాల్లో శుక్రవారం వైకాపా మండల కన్వీనర్ శంకర్ ఆధ్వర్యంలో రీకాల్ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు వాటి అమలు తీరు గురించి ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విష్ణునారాయణ, తిరుపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగరంగయ్య, సంజన్న, రామ్మోహన్, సూరి, తదితరులు పాల్గొన్నారు.